ఈనాడు
epaper.eenadu.net

# ఘనంగా విశ్వనాథ సాహిత్య పీఠం ద్విదశాబ్ది ఉత్సవాలు



పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న డా.వెల్చాల కొండలరావు, ప్రొఫెసర్ సుబ్బారావు, ఎన్వీఎస్ రెడ్డి తదితరులు

అమీర్‌పేట: విశ్వనాథ సాహిత్య పీఠం ద్విదశాబ్ది ఉత్సవాలను అమీర్‌పేటలోని సెస్ ఆడిటోరియంలో ఆదివారం నిర్వహించారు. పూర్వ తెలుగు అకాడమీ, ఉన్నత విద్యాశాఖ డైరెక్టర్ డా.వెల్చాల కొండలరావు ఆధ్వర్యంలో నాలుగు దశల్లో నిర్వహించిన కార్యక్రమాలకు ప్రముఖులు, కవులు, సాహితీవేత్తలు హాజరయ్యారు. ఈ సందర్భంగా కవి సామ్రాట్ విశ్వనాథ సత్యనారాయణ సాహితీ వైభవాన్ని పలువురు ప్రస్తుతించారు. పొట్టి శ్రీరాములు తెలుగు వర్సిటీ పూర్వ ఉపాధ్యక్షులు ఆవుల మంజులత అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో వెల్చాల కొండలరావు ప్రారంభోపన్యాసం చేశారు. కవి, రచయిత నిఖిలేశ్వర్, సీనియర్ పాత్రికేయులు పాశం యాదగిరి, కేంద్ర సాహిత్య అకాడమీ అడ్వైజరీ బోర్డు కన్వీనర్ ఆచార్య మృణాళిని, ఆంధ్రప్రదేశ్ మాజీ సీఎస్ ఎల్వీ సుబ్రమణ్యం, ఆచార్య వెలుదండ నిత్యానందరావు, దూరదర్శన్ పూర్వ క్రియేటర్ ఓలేటి పార్వతీశం, ఆచార్య కె.యాదగిరి తదితరులు హాజరై విశ్వనాథ సత్యనారయణ రచనలు, సాహితీ లోకానికి ఆయన చేసిన సేవలను కొనియాడారు. సిరివెన్నెల సీతారామశాస్త్రి సోదరులు చేంబోలు శ్రీరామశాస్త్రి రచించిన 'పూర్ణత్వపు పొలిమేరలో' పుస్తకాన్ని మెట్రో రైల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ఆయన ఆవిష్కరించారు.

Date : 25/11/2024 EditionName :
GREATER HYDERABAD PageNo :